Regd. No. H. NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 24-11-1978

జెరాక్స్ (ఫోటోస్టైట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn. డి. సి. హరిబాబు
ఫోన్ : 649
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు.
దస్తావేజులు, మార్కుల జాబితాలు,
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో దయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 47

మీ అధునిక రబ్బరు పెల్లర్లు
అత్యధిక దిగుబడులతో మీకు
అధిక లాభాలు చేకూర్చు
RAWAL (BOMBAY)
"రావల్"
బొంబే కంపెనీవారి
రబ్బరు రోలర్లనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్స్
సాధు నారాయణరావు & కో
సంతపేట (ఫోన్ 929) నెల్లూరు-1

# ఇంత హంగామా తర్వాత ఇప్పుడు వాయిదా వేయడ మేమిటి?

ప్రహసనంగా ముగిసిన తాలూకాల పునర్విభజన

ఒకేసారి పంచాయతీ సమితులతో తాలూకాల, సమితుల పునర్వ్యవస్థీకరణకు స్వస్తిచెప్పేసింది రాష్ట్ర ప్రభుత్వం. కొండంత రాగం తీసి తుమ్మతీగెవడం పాడినట్లయింది.

తాలూకాలు, పంచాయతీ సమితులను సరిసమానం చెయ్యాలని, సంఖ్యలోను, విస్తీర్ణంలోనూ సింక్రొనైజ్ చెయ్యాలని, సంకల్పించి ఈ పునర్వ్యవస్థీకరణ తల పెట్టారు తొలుత. దానిమీద నిరలామునస్ కమిటీని నియమించారు; ఆ కమిటీ జిల్లాలు తిరిగి నివేదిక తయారుచేసింది. తాలూకాల పునర్విభజన అనగానే ప్రతిజిల్లాలోనూ సంచలనం రేగింది. మాది కొత్త తాలూకా కావాలంటే మాదికావాలని అహమహమిక అంటూ జనం విన్నపాలు వినతులు చెయ్యడం మొదలు పెట్టారు. కొన్నిచోట్లయితే ఆవేశాలు ఉద్రేకాలుకూడా కల్గాయి. ఎట్లా అయితేనేం, ప్రభుత్వం దాలావరకు నిర్ణయాలు చేసేసినట్లే కనబడింది. ఉదాహరణకు నెల్లూరుజిల్లాలో నాయుడుపేట, బుచ్చి, పొదలకూరు కొత్తతాలూకాలు కాబో తాయని తేటతెల్లమైంది. ఇక వాటికి అధికార ముద్రపడడం ఒక్కటే ఆలస్యం అన్నట్లనిపించింది.

రేపో మాపో తాలూకాల పునర్విభజన జరుగుతుందని అందరూ ఆశిస్తుంటే, మొన్న 22 తేది మంత్రివర్గం సమావేశమై ప్రస్తుతానికి ఆ ప్రయత్నం విరమించాలని నిర్ణయించింది. అందుకు చెన్నారెడ్డిగారు

> మా రాజకీయ పరిశీలకుడు

చెప్పే కారణం— పై ఏప్రిల్ నెలలో పంచాయితీ ఎన్నికలు జరగబోతున్నాయి గనుక, ఈలోగా పునర్విభజన దుర్లభం, దుష్కరం. కాబట్టి దీనివల్ల తాలూకాల పునర్విభజన వాయిదావడడమేగాక, ఈసారి పంచాయితీ ఎన్నికలు పాత సమితుల పద్ధతిలోనే జరపబడుతాయన్నమాట. అంటే ఇన్నాళ్లచేసిన హంగామా, జరిపిన చర్చలు, చేసుకొన్న వినతులు, సేకరించిన ప్రజాభిప్రాయం అంతా వృధా అయ్యాయన్నమాట. దీన్నే ఇంగ్లీషులో మచ్ ఎడొ ఎబౌట్ నథింగ్ (Much ado about nothing) అంటారు.

ఇంతకూ చెన్నారెడ్డిగారు చెప్పిన కారణం అంత సబబైందిగా తోచదు. వ్యవధి చాలదని ఇప్పుడే అనిపించిందా? ఇన్నాళ్ళు ఇంతహంగామా చేస్తున్నప్పుడు అనిపించలేదా? ఇన్ని ఆశలు కల్పించినప్పుడు అనిపించలేదా?

తాలూకాల పునర్విభజనకు సంబంధించి కొన్ని వర్గాలనుండి వచ్చిన వ్యతిరేకతను చెన్నారెడ్డిగారు ఎదుర్కొనలేక వాయిదా వేసినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఫలానా కొత్తతాలూకా ఏర్పర్చాలి; ఫలానా కొత్తతాలూకా ఏర్పర్చకూడదు అంటూ వస్తున్న వత్తిళ్ళు, కొన్ని తాలూకాల విభాగాలను కొందరు వ్యతిరేకించడం —ఇవన్నీచూచి చెన్నారెడ్డిగారు అసలు మొత్తం పునర్విభజననే కటవటనిము షంలో నిరుపార్చేసినట్లున్నారు.

—తరువాయి 12 వ పేజీలో



మారుతి ప్రొడక్షన్స్‌వారి

# అతనికంటె ఘనుడు

సినిమాస్కోప్ - కలర్

నిర్మాత: అడుసుమిల్లి లక్ష్మీకుమార్ బి. ఇ., దర్శకత్వం: జి. సి. శేఖర్

నటీనటులు: కృష్ణ, సత్యనారాయణ, గిరిబాబు, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, జయప్రద, జానకి, జయమాలిని



నెల్లూరు

రంగమహల్ లో-రోజూ 5 ఆటలు

శ్రీరాం (ఏ. సి.) లో-రోజూ 4 ఆటలు

1-12-78 నుండి ఉదయం ఆటతో ప్రారంభం

# ది వైశ్య బ్యాంక్ లిమిటెడ్

## 27-11-78 తేది మా 177వ శాఖ

### 5-340, స్టోన్‌హవుస్‌పేట నెల్లూరు (ఆం.ప్ర.) నందు ప్రారంభం

స్థా॥ 1951

**ప్రగతిపథంలో వైశ్యబ్యాంక్ - సౌకర్యాలపథంలో చైతన్య రథం**

**బలహీనవర్గాలకు, బడుగు జీవితాలకు ఆశాజ్యోతి-**

వైశ్యబ్యాంకు చరిత్రలో ఇది ఎన్నటికీ మరువరానిరోజు. నెల్లూరులో మా 177వ బ్రాంచికి ప్రారంభోత్సవము జరగనున్నది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో 65వ బ్రాంచి. ఇలాంటి సందర్భంలో వైశ్యబ్యాంకు లిమిటెడ్ చరిత్రను సంగ్రహంగా పేర్కొనడం సముచితం.

**అవతరణ, అభివృద్ధి**

జాతిసేవకు అంకితమై, జాతీయం చేయబడని రంగంలో అగ్రగామిగావున్న అభ్యుదయ వాణిజ్యబ్యాంకు అయిన వైశ్యబ్యాంకు లిమిటెడ్ సుమారు 48 సంవత్సరాలుగా అకుంఠిత దీక్షతో విశ్వసనీయంగా పనిచేస్తున్నది. 1930లో బెంగుళూరులో వర్తక ప్రముఖుల బృందంచే ప్రారంభించబడి, అన్ని తరగతులవారికి అందుబాటై అన్నిచోట్ల బ్రాంచీలరూపములో విస్తరింపగల్గి స్వాగత తోరణాలు కడుతున్నాయి. దేశవ్యాప్తంగా విస్తరించి, జాతీయ స్థాయిని పొందింది.

ముఖ్యంగా 1975 నుండి 1978 సంవత్సరాలలో బ్యాంకు అద్భుతమైన అభివృద్ధి సాధించింది. ఈ నాల్గున వర్షాలలో బ్యాంకు డిపాజిట్లు పెరుగుదల 1974-20 కోట్లు, 1975-31 కోట్లు, 1976 48 కోట్లు, 1977-70 కోట్లు, 1978-77 కోట్లు. ఇప్పటికి సుమారు 77 కోట్ల డిపాజిట్లుతో 176 శాఖలుగా విస్తరిల్లి బ్యాంకుల యుగంలో పురోగతి చెందుతున్నది.

**ప్రత్యేక పథకాలు**

సమాజంలో వివిధవర్గాలవారి అవసరాలను తీర్చేనిమిత్తం ఈ బ్యాంకు పెక్కు కొత్తపథకాలను ప్రవేశపెట్టింది. ప్రత్యేకావసరాలకు తగినవిధంగా ఈ పథకాలను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు ప్రవేశపెట్టిన 'సౌభాగ్య డిపాజిట్ పథకం' ద్వారా మా లక్ష్యాన్ని మించిన ప్రజాదరణ, ఎక్కువ డిపాజిట్లు వచ్చాయి; పెట్టుబడి పెట్టగల ప్రజలనుండి మంచి ఆదరణ పొందిన మరొక డిపాజిట్ పథకం. 'అక్షయ డిపాజిట్ పథకం' డిపాజిటరుకు తెలియకుండానే డబ్బు చాలావేగంగా పెరుగుతుంది. కుమారుని విద్య, కుమార్తె వివాహం, ఉద్యోగ విరమణతర్వాత తృప్తికరమైన జీవితం- తదితర విషయాలలో సక్రమంగా ప్రణాళిక వేసుకోడానికికూడా డిపాజిటర్లకు దోహదం చేస్తుంది.

**మరికొన్ని పథకాలు:**

విద్యానిధి, పరంపర, జనతా నగదు సర్టిఫికెట్లు, వార్షిక రికరింగ్ డిపాజిట్ పథకం బలహీనవర్గాలకు ఋణాలు, ఇండస్ట్రియల్ ఫైనాన్స్ బిల్లుల అండర్ రైటింగ్, విదేశ మారక ద్రవ్యం మొదలగునవి.

**సమాజంలో అత్యధికుల అవసరాలు తీర్చేనిమిత్తం ఈ క్రింది డిపాజిట్ పథకాలను త్వరలో ప్రవేశపెడుతున్నాము.**

బాలవికాస్ డిపాజిట్ పథకం, చిన్నమొత్తాల పొదుపు – గృహనిర్మాణ పథకం; గిఫ్ట్ చెక్కులు; ఎగ్జిక్యూటరు మరియు ట్రస్టీ వ్యాపారం; జనతా గృహనిర్మాణ పథకం మొదలగు ఆదర్శవంతమైన పథకాలతో జాతీయ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యంగల రంగాలకు ఆర్థికసహాయం కల్గిస్తుంది.

ఖాతాదారులకు సంతృప్తికరంగా సేవచేసి పెక్కుపథకాలను విజయవంతం చేయడానికి సుశిక్షితులైన మా సిబ్బంది మీకు అన్నివేళలా సహకరిస్తారు. మా సిబ్బంది శిక్షణనిమిత్తం ఆంధ్రప్రదేశ్ హైదరాబాదులో మరొక కళాశాలకూడా స్థాపించాము.

అన్నిచోట్ల విజయవంతంగా నడుస్తూ, వాణిజ్యవేత్తల వరప్రసాదినిగా విలసిల్లుతున్న

## వైశ్య బ్యాంకు 1980 లో వజ్రోత్సవము

జరుపుకోడానికి పరుగిడుతున్నది.

— వైశ్యబ్యాంకుకు హృదయపూర్వక అభినందనలు —

**Rasi Steels**
Whole sale Iron Merchant,
Phone: 745
11/897-2 Santhapet, Nellore.

**Sree Venkataramana Paints Stores**
Phone: 1415
Santhapet, Nellore.

**Sheen Enter Prises**
Phone: 1415
10/127, Santhapet, Nellore.

**Kondapalli Gopalaiah**
Tel: 657
Oil & General Merchants
Stonehousepet, Nellore.

**Kurapati Venkatasubba Rao & Co.,**
General Merchants,
Phone: 1470, Res: 1430
Stonehousepet, Nellore.

**Sankar Textiles Company**
Whole-sale Banians Dealers
Phone: 1330
Stonehousepet, Nellore.

**Sri Ganesh Finance Corporation**
Stonehousepet,
Nellore.

**Rajyalakshmi Hall**
Phone: 812
Chinna Bazaar, Nellore.

**Ramakrishna Automobiles**
Phone: 351
Stonehousepet, Nellore.

**Chaluvadi Venkatachalamaiah**
Land Lord
Stonehousepet, Phone: 1479, Nellore.

# వెంకటగిరి-
# కాదుకాదు,
# అదొక విషాదపురి!

వెంకటగిరి వైభవస్థితిగతుల్ని ఎరగని ఒకప్పటి గ్రామము. జానపదుల రాజ్యాధికారాన్ని పర్యవసానదశనూ కోల్పోయి కట్టుగట్టలలో తిరిగినట్లున్న రాజమహల్లోని దూరి పుట్టిన దశలో మార్చబడిన వృద్ధ రాజమాత నిర్లక్ష్యం చేసిన మనీషిగ రాజ్యాన్ని చూస్తుంటే అది గ్రామము. ఐనా వరి స్థితిలో మార్పురాలేదు.

వెంకటగిరి జనాభా దాదాపు 20 వేల దాకా ఉంటుంది. దాన్ని 'టౌన్' అని పిలువలేకపోవటం వెంకటగిరియులకి ఒక సరదా. నిజానికి అప్పటిది ఒక టౌనే! తాలూకా కేంద్రం అనేకాదు, సమితికేంద్ర మనేకాదు; దిగ్గినా కేజి ఉంది, మూడు నాలుగు బ్యాంకులున్నాయి, మున్సిఫ్‌కోర్టు వుంది, టెలిఫోన్ ఎక్స్ఛేంజీ ఫోనుంది, సూపర్‌బజారు వగైరాలున్నాయి అంగట్లో అన్నీ వున్నా అల్లదినోట్లో శని వున్నట్లుంది వెంకటగిరి పరిస్థితి. ఏ పౌర సౌకర్యమూలేదు, పారిశుధ్యమూ లేదు. రోడ్లు ఎప్పుడు చూచినా మురికిగుంటలమాదిరి వుంటాయి. ఐదుకు సందుగొందుల మాట అటుంచండి; మెయిన్ రోడ్లు సైతం దరిద్రంగా దుర్గంధ భూయిష్టంగా ఉంటున్నాయి. వర్షాకాలంలో సరే, అవి రోడ్లుకావు, జగదమడుగులే!

కొన్ని రోట్ల మోకాటి లోతున కూడా నీళ్ళు నిలుస్తాయి.

పెంటకుప్పలు ఎత్తరుకాని, రోడ్లు దిమ్మరింకాని వారానికొక్కసారి జరిగితే జాస్తి. రోడ్లమీద ఎక్కడ జట్టినా మురికినీరు ప్రవహిస్తుంటుంది. వాటిమీద దోమలు, ఈగలు. ఈ దోమాయణంతో రాత్రిళ్ళు

## జిల్లావార్తలు

వెంకటగిరియులు కంటినిండ నిద్రపోవాల్సిందం లేదు. అంతేకాదు, వాటివల్ల బోదకాళ్ళు, వరిబీజాలు, విషజ్వరాలు ప్రబలమవుతున్నాయి. వీధుల్లో డి.డి.టి. చల్లడం అన్నది ఎప్పుడో మానేశారు. కుళ్ళిన పదార్థాలు, మలమూత్రాదులతో వీధుల వరకు జుగుప్సాకరంగా వుంటున్నాయి.

వీధిదీపాలు సరే, వైదీనం వెలిగితే వెలుగుతాయి, లేకపోతే లేదు. బస్టాండు వుంది. తిరుపతి వెళ్ళేవి, నెల్లూరు వగైరా ప్రాంతాలకు పోయేవి-రోజుకు మొత్తం హెచ్చుతక్కువ 85 బస్సులదాకా వచ్చిపోతుంటాయి. కానీ బస్సు స్టాండు లేదు. రోడ్డులో నిలపడం పోవడమే తప్ప వందాయితీ బస్టాండనికాని, ప్రయాణికుల షెల్టరనిగాని, మరుగుదొడ్లని కానీ, మంచినీటి సౌకర్యం అని కానీ-ఏమీలేవు.

ఎందుకు ఇంత దుస్థితి? పంచాయితీకి డబ్బులేదా అంటే, 20 వేల జనాభావున్న; తాలూకా కేంద్రం. డబ్బు లేకపోవడమేమిటి? పైగా ఇంతకంటే నిరుపేదగా నికృష్టంగావున్న పంచాయితీలు సైతం బస్టాండు, షెల్టరు వగైరా కట్టించుకొంటున్నాయి. ఆ మాత్రమైనా చేసుకోలేకపోయిందా వెంకటగిరి!

డబ్బులేకకాదు, శ్రద్ధ లేక. టౌనును బాగుపర్చాలనే ఆసక్తి, సేవానురక్తి లేకపోవడంవల్ల!

చిన్న ఉదాహరణ చూడండి. అరవ బ్రాహ్మణవీధి నుంచి పోస్టాఫీసుకు వెళ్ళే దారిలో రెండు కల్వర్టులు కలిసి ఉధృతంగా ప్రవహిస్తుంటాయి, ప్రమాదకరంగా వుంటుంది. జనం గొడవచెయ్యగా చెయ్యగా సంవత్సరంక్రితం ఒకబ్రిడ్జి కట్టించారట. మొన్న 17 తేది ఎరువులలారీ ఆ బ్రిడ్జిమీదకి వచ్చేసరికి అదికాస్తా ఫెళ్ళుమని కూలిపోయిందట. సంవత్సరం క్రితం కట్టించిన వంతెన, ఒకలారీ బరువుకు మొయ్యలేక కూలిపోవడం ఏమిటి?

-ఇదీ వెంకటగిరి పరిస్థితి, దీనికి పాలకులే బాధ్యులనలేము. వెంకటగిరియుల్లో ఒకప్పుడు మంది చైతన్యం వుండేది. ఇప్పుడెందువల్లనో పొరల్లో నిద్రిస్తున్నది. వాళ్ళలో చైతన్యం వస్తేనే వెంకటగిరి బాగుపడ్తుంది అంతదాకా అదొక విషాదపురే!

### ఆత్మకూరులో సభాపతి

శాసనసభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి 18 తేది ఆత్మకూరు తాలూకా పర్యటన విశేషాలు ఇవి-

ఉదయం 9-30కు ఆత్మకూరు చేరుకొని, మధ్యాహ్నం 1 గంటకు చేరారు అధికారానధికారులతో ముచ్చటించి తర్వాత గుడిపాడు వెళ్ళి, సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాన్ని ప్రారంభించారు. ఆ సభను జిల్లా కలెక్టరు శ్రీ టి. గోపాలరావు అధ్యక్షించి, జిల్లాలో పేదలకు పంచిపెట్టవలసిన భూమి ఇంకా 15 వేల ఎకరాలు మిగిలుందన్నారు. అందులో ఉదయగిరి తాలూకాలోనే 50 వేల ఎకరాలున్నాయని; ఈ భూమిని తర్వాత పై మార్చినెల లోగా పంచిపెట్టేస్తామని అన్నారు.

శాసనసభ్యుడు డాక్టర్ వి. సుందరరామరెడ్డి సోమశిల ఉత్తరపు కాల్వద్వారా ఆత్మకూరు తాలూకా వెనుకబడిన తనం పోగొట్టడానికి స్పీకర్ సాయం చెయ్యాలని కోరాడు.

కొండయ్యచౌదరిగారు-కావలి, ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాలు బాగుపడాలంటే సోమశిలను నాగార్జున సాగర్‌తో కలపడ మొక్కటే మార్గమన్నారు. సహకార వ్యవసాయ క్షేత్రాలకు నీటిపారుదల సౌకర్యాలు సమృద్ధిగా కల్పించవలసిందిగా అధికారులను కోరాడు.

-కొరవ 8 వ పేజీలో


## కావలెను

కల్పన ఏజన్సీస్ (లా ఎంటర్‌ప్రైజస్ (బుక్ పబ్లిషర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్, రాజమండ్రి) వారి 'ఇంటింటా గ్రంథాలయ పథకం' లో సభ్యులను చేర్చుటకు, నెల్లూరు, కోవూరు, కావలి, గూడూరు, బుచ్చి మొదలగు కేంద్రాలలో అందము చొరవ, నైపుణ్యము, విద్యార్హతగల స్త్రీలు కావలెను. పూర్తివివరాలతో పాస్‌పోర్టు సైజు ఫోటోలు జతపరిచి దరఖాస్తులు వెంటనే క్రింది చిరునామాకు పంపండి.

నెల్లూరు జిల్లాలోని ప్రతి తాలూకాయందు తగిన డిపాజిట్ పైకం చెల్లించి, తమ స్వంత బాధ్యతపై సైబుక్ డిస్ట్రిబ్యూషన్‌కు సబ్ డిస్ట్రిబ్యూటరుగా కావలెను. వెంటనే దిగువ చిరునామాదారులతో సంప్రదించండి.

కల్పన ఏజన్సీస్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
'ఇంటింటా గ్రంథాలయ పథకం'
12-మునిసిపల్ బిల్డింగ్స్, సుబేదారుపేట, నెల్లూరు - 1







19 తేది రాచర్లపాడువద్ద జరిగిన ప్రమాదం. ఎడమవైపు-లారీ, ఎరువుల బస్తాలు; కుడివైపు టూరిస్టు బస్సు

# రాచర్లపాడువద్ద ప్రమాదం-
# ఐదుగురి దుర్మరణం

కావలితాలూకా రాచర్లపాడుసమీపాన, గ్రాండ్ ట్రంకు రోడ్డు మీద, 19 తేది తెల్లవారుఝామున 4-30 గంటలప్పుడు జరిగిన ఘోరాతిఘోరమైన ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు చనిపోయారు; 15 మంది గాయాలతో నెల్లూరు పెద్దాస్పత్రి పాలయ్యారు. వారిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా వుందంటున్నారు.

రాచర్లపాడుగ్రామంనెల్లూరికిఉత్తరంగా 14 మైళ్ళలో వుంది. ఆ వూరిసమీపాన ఒకచిన్న తూమువుంది; ఆ తూమువద్ద ఈ ప్రమాదం జరిగింది. ఎపిటి 6415 లారీ మద్రాసు నుంచి యూరియా బస్తాలు వేసుకొని నరసారావుపేట పోతూంది. ఎదురుగా విజయవాడ వైపునుంచి ఎ డి ఎం 2444 టూరిస్టు బస్సు వస్తూంది. లారీ తూముదాటింది; టూరిస్టు బస్సు తూము మీదికి రాబోయింది. ఆ సందున రెండూ ఢీ కొన్నాయి. బస్సు పక్కకు వొరిగిపోయింది. లారీ బాగా బోల్తాపడిపోయింది. దానిమీద ఐదుమంది నిద్రపోతుండినారు. ఆ ఐదుగురూ క్రిందపడిపోయారు; వాళ్ళమీద టార్పాలిన్‌పడి, దానిపైన ఎరువుల బస్తాలు కుప్పగా పడిపోయాయి. అంతే, పాపం, ఆ ఐదుగురు నిద్రలోనే గాఢ

-కొరవ 10 వ పేజీలో





ఆథరైజ్డు స్టాకిస్టు
M/s ఎం. రామకృష్ణారెడ్డి & కంపెని
గూడ్సు షెడ్డు ఎదురుగా, గూడూరు - నెల్లూరుజిల్లా
M/s రహీం టింబర్ డిపో.,
నాయుడుపేట - నెల్లూరుజిల్లా (ఆం. ప్ర)
(ఫోను: 45)

# ఇనమడుగు పాఠశాలకు యిచ్చిన విరాళం ఏమైంది?

## —మంత్రి జనార్దనరెడ్డి సభలో సి. వి. శేషారెడ్డి ప్రశ్న

ఇనమడుగు పాఠశాలకు 1962లో ఆ నాటి జిల్లాపరిషత్తు ప్రథమాధ్యక్షులు, శ్రీ దువ్వూరు జానకిరామరెడ్డి అనే భూస్వామి 6 వేల రూపాయలు విరాళమిచ్చారట. ఆ మొత్తం జి. ప. నిధులలో జమ కానేలేదట. సమస్తానే గుటకాయ స్వాహా అయిపోయిందట.

—అని మా వార్తాహరుడు. 19 తేది సాయంత్రం ఇనమడుగు ఎస్.వి.కె.ఆర్ జి. ప. హైస్కూలు వార్షికోత్సవ సభలో శాసన సభ్యుడు శ్రీ సి. వి. శేషారెడ్డి, కోవూరు మాజీ సమితి అధ్యక్షులు శ్రీ కాటంరెడ్డి వెంకట్రామరెడ్డి చేసిన అభియోగమిది. ఆశ్చర్యకరమేమంటే, సదరు జి. ప. ప్రభువుల చేతి ఇంకొక దాత కోట హైస్కూలుకై ఇచ్చిన 15 వేలు కూడా గోల్మాల్ అయిపోయాయన్న పాత వార్తనుకూడా శేషారెడ్డి ప్రస్తావించి, వాటిమీద విచారణ జరగాలని కోరారు. అప్పటి జి. ప. ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

ఈ వార్షికోత్సవసభలో పాల్గొన్న రెవిన్యూమంత్రి శ్రీ ఎం. జనార్దనరెడ్డి, పాఠశాలకోసం సువిశాలమైన 1½ ఎకరా తోటభూమిని ఉచితంగా ఇచ్చిన దివంగత శ్రీ నల్లపరెడ్డి వెంకటకృష్ణారెడ్డిని అభినందించారు. హెడ్మాస్టరు శ్రీ వి. రాధాకృష్ణమూర్తి అత్యంత శ్రద్ధాసక్తులతో ఏర్పాటు చేయించిన సైన్స్ ఎగ్జిబిషన్ను మంత్రి ప్రారంభించారు. సభకు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డికూడా మాట్లాడారు.

అదేరోజునే శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినం. జిల్లా ఇందిరాకాంగ్రెసు సంఘీయులు వి. ఆర్. కాలేజి మైదానంలో పెద్దఎత్తున అన్నదానం, దాంతోపాటు సభ ఏర్పాటు చేశారు. దాదాపు 10 వేల మందికి జరిగిన ఆ అన్నదానాన్ని శ్రీ జనార్దనరెడ్డి ప్రారంభించారు.

తర్వాత మంత్రి పొదలకూరురోడ్డులోని నేతాజీకాలనీలో పట్టాలు పంపకం చేసి, కాలువవద్ద తిక్కవరపుపాడు బ్రాంచి కాల్వ ఆయకట్టుదారుల సభకు వెళ్ళారు. ఈ బ్రాంచికాల్వ కనుపూరుకాల్వ పథకంలో వుండటంచేత, అమలు జరగడం లేదట. కాలువవద్ద ప్రొఫైళ్ళను దాటిస్తే, ఈ కాల్వద్వారా 7 వేల ఎకరాలు సాగవుతాయని శ్రీ సి. వి. శేషారెడ్డి అన్నారు. మంత్రి జనార్దనరెడ్డి మాట్లాడుతూ ఈ బ్రాంచికాల్వ రాదనే నిరాశ రైతాంగానికి వుండనవసరంలేదు: దీనికి 50 లక్షల రూపాయలు ఇప్పించడానికి తాను ప్రయత్నిస్తానని హామీఇచ్చారు. కనుపూరు కాల్వ ఇంత ఆలస్యంకావడానికి కారణం జిల్లా రాజకీయ వైషమ్యాలేకాని, నిధుల కొరతకాదని శ్రీ కె. వి. సుబ్బారెడ్డి ఖండ ఖడ్డలుకొట్టారు. ఈసభ తర్వాత మంత్రి ఇనమడుగు వార్షికోత్సవానికి హాజరయ్యారు.

మర్నాడు గూడూరు సమీపాన వెంకనపాలెంవద్ద కండ్లేరు వాగుమీద కట్టిన వంతెనను శ్రీ జనార్దనరెడ్డి రిబ్బను కత్తిరించారు. గూడూరు లయన్స్ క్లబ్బు పూనికతో, గ్రామస్థుల 30 వేలు విరాళంతో, మిగతా 55 వేల ప్రభుత్వం భరించుకొని ఈ వంతెన నిర్మించింది. లయన్స్క్లబ్బు ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నది.

సభను సింహపురి (అంతర్‌లయన్స్ ప్రెసిడెంట్) శ్రీ వి. రంగయ్య అధ్యక్షించారు. వెంకనపాలెం పరిసర గ్రామాలకు పంచదారి వసతులు కోరారు సి. వి. శేషారెడ్డి.

గూడూరు లయన్స్ సేవలను శ్రీ జనార్దనరెడ్డి ప్రస్తుతించారు. ఐదేళ్లలోపు బోస్తులు, కట్టువపల్లెపు కరెంటు త్వరలో వస్తున్నాయని చెప్పారు. ఐదేళ్లి గ్రామం రోడ్డు వసతైనా కోర్కెలను పనికి ఆహార పథకం క్రింద తీసుకోవచ్చునన్నారు.



వెంకనపాలెంవద్ద కండ్లేరుమీద వంతెన ప్రారంభోత్సవం— కుడివైపునుండి జిల్లా కలెక్టరు టి. గోపాలరావు, ఎం. ఎల్.సి, గునపాటి రామచంద్రారెడ్డి, డాక్టర్ వై. జె. ప్రభాకరరెడ్డి, మంత్రి జనార్దనరెడ్డి, లయన్స్ అధ్యక్షుడు వి. రంగయ్య.

ఎం. ఎల్. సి. శ్రీ గునపాటి రామచంద్రారెడ్డి, డాక్టర్ సి. ఆర్. రెడ్డి, డాక్టర్ వై. జె. ప్రభాకరరెడ్డి, శ్రీ ఎం. పట్టాభి రెడ్డి, సర్పంచ్ శ్రీ బిట్టమూరు రాధాకృష్ణారెడ్డి తదితరులు ఉపన్యసించారు.

మొత్తానికి ఈసారి జనార్దనరెడ్డి కార్యక్రమంఅంతా నింపాదిగా, వెసలుబాటుగా, హాయిగా జరిగింది. ★

(6వ పేజీతరువాయి)

సంఘాన్ని ఏర్పాటు చేశారు.

అటు మేనేజిమెంటు తన పట్టుదలను, ఇటు ఉద్యోగులు తమ ఆవేశాలను తగ్గించుకొని, నిరుద్రేకంగా, సామరస్యంగా, పరస్పర సహకారంతో పరిష్కరించుకోవలసిన సమస్య ఇది. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోకండి.

### ప్రమాదంలో మరణం

డాక్టర్ పి. శ్రీనివాసులురెడ్డిగారి పొలాల్లో పనిచేసే పాలేరు భార్య ఏలూరు రమణమ్మ (40) ను 20 తేది సాయంత్రం కోవూరు సమీపాన నందలగుంట వద్ద నెల్లూరు బస్సు గుద్దేసి, అవనైనా ఆపకుండా దబాయించి వెళ్ళిపోయింది. ఆమె 22 తేది హాస్పిటల్లో చనిపోయింది. పోలీసు రిపోర్టు యిచ్చారు; కానీ ఇంతదాకా ఆ డ్రైవర్ను అరెస్టు చెయ్యలేదు ఏ చర్యా తీసుకోలేదు. ★

"Hitodi"®
PANTHER
MOBIKE
( Powerful Mini-Motor-cycle)

INDIA'S FIRST-MINI-MOTOR-CYCLE FOR THE PRICE OF A MOPED......!
THE STURDY PETROL SAVER
FOR WORK OR LEISURE
With Rear Shockers, Dual Seat & Hand Brake


Which other Moped can offer such good features?

- 12-Volt Powerful Magneto
- Steel Gears in place of belt
- Gears and Clutch in Oil - bath
- Hi-rise handle bar for arm - chair riding comfort
- Seating capacity : Two Persons
- Longest warranty of 180 days
- Six free after-sale services

Manufacturers:
INDIA AUTOMOTIVES LIMITED
HITODINAGAR, ADITYAPUR, TATANAGAR

Please ask for free demonstration at our Show Rooms

Authorised Stockists:
M/s. Murali Auto Agencies
DARGAMITTA - NELLORE
ANDHRA PRADESH
Telephone No. 415.




EX-SHOW ROOM PRICE: Rs. 2,625

# గ్రామీణ వాతావరణానికి తరలివస్తున్న కొన్ని చిత్రాలు

ఇటీవలకాలంలో నేటి రాజకీయ పరిస్థితులపై సెటైర్లుగల కథా చిత్రాలు ఎక్కువగా వస్తున్నాయి. సామాజిక వైశమ్యాలకు యిది శుభసూచనే. అంతే అన్నీ ఒకేమూసలో పోసినట్లుంటే దెబ్బ తింటాయి, ఆ మధ్య నిర్మాణంలో వున్న పునాదిరాళ్ళు, కలియుగ మహాభారతం, ప్రెసిడెంట్ పేరమ్మ, విడుదలయిన మన వూరి పాండవులు...అన్నీ యీ కోవకు చెందినవే.

'ప్రెసిడెంట్ పేరమ్మ' చిత్రాన్ని కవితా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బేనర్‌పై డి. వి. ఎస్. రాజుగారు నిర్మిస్తున్నారు. దర్శకుడు కె. విశ్వనాథ్. నూతన ప్రసాద్, కవిత, గొకిన రామారావు, సాక్షి రంగారావు, సారధి, రావు బాల సరస్వతి నటిస్తున్నారు. పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారి యింట్లోని పనిమనిషి ఆ వూరికి ప్రెసిడెంటు అయి గ్రామాన్ని బాగుచేయాలని ప్రయత్నిస్తే ఆమెకు మాటి అర్థాలకు అడ్డుపడటం మొదలైన గ్రామీణ రాజకీయాలు ఈ చిత్రంలో ఉన్నాయి.

ఈ చిత్రాన్ని పూర్తిగా రాజమండ్రి ప్రాంతాల్లో తీస్తున్నారు. అక్టోబరు 16 తేదీనుంచి నవంబరు 7 తేదీ వరకు తొలి షెడ్యూలు జరిగింది. రెండో షెడ్యూలు డిసెంబరు 30 నుంచి జనవరి 10 తేదీ వరకు జరిగి చిత్రనిర్మాణం పూర్తవుతుంది. ఈలోగా రెండుపాటలను మైసూరులో చిత్రీకరిస్తారు.

దాసం గోపాలకృష్ణ ఈచిత్రానికి కథ-సంభాషణలు రాశారు.

## 'కమలమ్మ కమతం' పూర్తి

కృష్ణంరాజు, జయంతిలతో సి. ఎస్. రావు 'కమలమ్మ కమతం' నవలను పి. ఎ. పి. వారు తెలుగు తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. రెండు షెడ్యూల్స్ విజయవాడ దగ్గరున్న పునాదిపాడులో జరిపి చిత్రనిర్మాణాన్ని పూర్తి చేశారు. నవంబరు 14 తేదీవరకు షూటింగ్ జరిపి యూనిట్ మద్రాసుకు తిరిగివచ్చింది. దర్శకుడు ప్రత్యగాత్మ యీ చిత్రంలో గ్రామీణ వాతావరణాన్ని చక్కగా చిత్రీకరించారని అంటున్నారు.

## దేవదాసీల్లాంటి 'జోగులు'!

ఆంధ్రప్రదేశ్‌లో దేవదాసీలు ఎట్లాంటి వారో తెలంగాణా ప్రాంతంలో 'జోగులు' అనే వర్గంకూడా అలాంటిదే. వారూ దేవదాసీలవలె దేవునికి అంకితమైన కన్యలే!

వీరి జీవితాన్ని పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో దర్శకత్వం, ఎడిటింగ్, కెమెరా శాఖల్లో శిక్షణపొందిన యువకులు తెరకెక్కించబోతున్నారు. చిత్రం మొత్తం తెలంగాణాలోనే నిర్మించబడుతుంది.

### అక్షర తూణీరం

కొత్తగొడుగు పట్టుకెళ్ళి పారటితెస్తే
అదిచూచిన ఇల్లాలికి కోపంవస్తే
తెరచిచూస్తె నాపేరే కట్టిఉన్నది
అది నిరుడే పార్కులో పోగొట్టుకున్నది.

—నాగ భైరవ

## కళాసాగర్ బహుమతి ప్రదానోత్సవం

మద్రాసులోని సాంస్కృతిక సంస్థ ప్రతి సంవత్సరమూ 'సినీ బెస్ట్' ఎవార్డ్సు యిస్తుంది. 1977వ సంవత్సరానికి ఎన్నికయిన 'ఉత్తమ'ల వారికి వాను లోగడ రాశాను. ఈనెల 12వ తేదీ సాయంకాలం యూనివర్సిటీ సెంటినరీ హాల్లో విశేషంగా అవార్డులందించారు.

సభలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి వెంకట్రామరెడ్డి అధ్యక్షస్థానాన్ని అలంకరించవలసింది, కాని ఆయన రానందున మద్రాసు న్యాయశాఖామంత్రి శ్రీ కె. నారాయణస్వామి ముదలియార్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నడిపారు.

ఎన్నడూ ఏ సభంటూ సాధారణంగా పోవరు కాని డాక్టర్ భానుమతి ఆనాటి సభకు వచ్చి బహుమతి అందించింది. ఉపన్యాసాలూ, ఇతర కార్యక్రమాలు మామూలే. బెంగుళూరు షూటింగ్ ఉన్నందువల్ల వాణిశ్రీ రాలేకపోయింది. బాలసుబ్రహ్మణ్యంకూడా అంతే.

## తెలుగులో 'నిమజ్జనం'

మంజేరి కె. ఈశ్వరన్ మలయాళ నవల 'నిమజ్జనం' కథ తెలుగులో ఆర్ట్ ఫిలింగా తెరకెక్కబోతూంది. 'ఊరుమ్మడి బ్రతుకులు' దర్శకుడు బి. ఎస్. నారాయణ ఈ చిత్రానికి దర్శకుడు. శారద కథానాయిక పాత్రనుధరిస్తూంది. బోస్, చక్రపాణి ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. నవంబరు 10వ తేదీన హైదరాబాద్‌లో చిత్రం షూటింగ్ ప్రారంభమయింది. డిసెంబరు నెలాఖరుకల్లా చిత్రం పూర్తి అవుతుంది. కథాంశాన్నిబట్టి ఈ చిత్రంలో కొన్నిదృశ్యాలను వారణాసిలో కూడా చిత్రీకరిస్తారు.

—తరువాత 10 వ పేజీలో

## 'శారద'

# ప్రశ్నోత్తరావళి

కె. రామయ్య — అద్దంకి

దాసరి దర్శకత్వంతో శోభన్‌బాబు హీరోగా నిర్మిస్తున్న 'సిరిపురంలో ఒక చిన్నోడు' చిత్రం షూటింగు ఎప్పుడో తెలియ[illegible]ండి? ఆ చిత్రంలో హీరోయిన్ ఎవరు?

★ [illegible]ట్లాంటి ప్రయత్నం ఇప్పట్లో లేదు.

డి. వి. సుబ్రహ్మణ్యం — గూడూరు

స్వర్గీయ ఘంటసాలగారి ఫోటో పొందాలంటే ఎట్లా? వారి కుమారుడు విజయకుమార్ అడ్రసు తెలియజేయండి.

★ ఘంటసాల విజయకుమార్, ఉస్మాన్‌రోడ్, టి. నగర్, మద్రాసు-17.

సి. ఎస్. మురళీకృష్ణ — నాయుడుపేట

(I) జాహ్నవి రామేశ్వరి ఇప్పుడు ఏ చిత్రంలో నటిస్తూంది?

★ రామేశ్వరి హిందీ చిత్రరంగంలో టాప్ హీరోయిన్‌గా ఉంది. తెలుగు చిత్రాలకు అందటంలేదు.

(II) అసోసియేట్ డైరెక్టరు, కో డైరెక్టరుకు తేడాఏమిటి?

★ అసోసియేట్ డైరెక్టరు దర్శకత్వ శాఖకు అవసరమైనవన్నీ ఏర్పాటు చేయాలి. కో డైరెక్టర్ దర్శకుని తర్వాత అంతటివాడు. ఒకవేళ దర్శకుడు రాకపోతే అరోజు షూటింగులోసే స్తోమత ఉండాలి.

> ### ప్రశ్నోత్తరావళి
> పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.
> 'శారద'
> 9A/2 దొరసామిగ్రామణి వీధి
> మద్రాసు 26

పి. వి. రమణారెడ్డి — నెల్లూరు

అవార్డుపొందిన ఉత్తమ చిత్రాలు రెండుమూడు వారాలకంటే ఎక్కువ ఆడడం లేదు. ప్రజలకు నచ్చనివి ఉత్తమచిత్రాలెట్లా అవుతాయి?

'దశిచీమలు' ఉత్తమ చిత్రమేకదా, మరి దానికెందుకు అవార్డు యివ్వలేదు?

★ అవార్డ్ యిస్తున్న సినిమాలు ప్రజలకు నచ్చవు. అందుచేతనే ఎక్కువరోజులు

—తరువాత 10 వ పేజీలో




ప్రేమాస్పదుడు, కల్లకపటమెరుగని కారుణ్యమూర్తి, మా హృదయాల్లో
చెరగనిమూర్తి, మా మనస్సులో మరుపురాని మహామనీషి

## మంచిని పెంచి మాకు దూరమైన ధన్యజీవికి

# కర్పూర నీరాజనం



# శ్రీ శ్రీరాం జగదీశ్వరనాయుడు

కమ్మపల్లె – వెంకటగిరి తాలూకా

మూగవోయిన గొంతులతో, బరువెక్కిన గుండెలతో

## వద్దినేని బలరామానాయుడు

నిమ్మకాయల వ్యాపారం – గూడూరు

1. గూడూరు లెమన్ మర్చంట్స్ అండ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్, గూడూరు
2. యన్. పాపానాయుడు, కంభాలపల్లి
3. అడపాల చంద్రశేఖరరెడ్డి, వెంకనపాళెం
4. బొల్లినేని ఆంజనేయులునాయుడు, చిపినాపి
5. వేలూరు ఈశ్వరనాయుడు, పెదమస్తానాయుడు, చినమస్తానాయుడు,
వెంకటయ్యనాయుడు సాయపనేని శ్రీనివాసులునాయుడు, తలుపూరు
6. వేవూరు చంద్రశేఖరరెడ్డి, గూడూరు
వెడిచర్ల రమణారెడ్డి. తిప్పవరప్పాడు
7. తాళ్ళూరు రామక్రిష్ణనాయుడు, బాలయపల్లి, వెంకటగిరి తాలూకా
8. ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి, నిమ్మకాయల వ్యాపారం, చెన్నూరు
9. కందల వెంకటసుబ్బయ్య, నిమ్మకాయల వ్యాపారం, గూడూరు
10. తిరుమూరు జనార్దనరెడ్డి, నిమ్మకాయల వ్యాపారం, గూడూరు
11. బండి రమణయ్య. నిమ్మకాయలవ్యాపారం, గూడూరు
13. నర్రావుల ప్రకాశం (అల్లుడు); సూపర్‌వైజరు, వ్యవసాయాభివృద్ధి బ్యాంకు
వెంకటగిరి.

